
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జగిత్యాల
జిల్లా వార్తలు
5★★
గురువారం 5 డిసెంబరు 2024



ఆశా కార్యకర్తల ఆందోళన

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ 8



జగిత్యాల కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఆశా కార్యకర్తలు

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

కలెక్టర్ బి.సత్యప్రసాద్


పెగడపల్లి ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్ 8

అన్ని వర్గాలకు అండగా నిలిచాం

మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి





- పదేళ్లలో చేయనిది.. పది నెలల్లో చేసి చూపించాం
- రామగుండంలో ఎయిర్ పోర్టు
- మంథనిలో కోకాకోలా ఫ్యాక్టరీ
- శాతవాహనలో ఇంజనీరింగ్, లా కళాశాలలు ఏర్పాటు చేస్తాం
- పెద్దపల్లి యువ వికాసం సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- సభ సక్సెస్‌తో కాంగ్రెస్‌లో జోష్

'అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం.. ప్రజలు ఇవన్నీ గమనించి ప్రభుత్వానికి అండగా నిలవాలి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యువ వికాసం బహిరంగ సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలకు సాగునీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. రామగుండానికి ఎయిర్ పోర్టు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. కరీంనగర్ శాతావాహన విశ్వవిద్యాలయానికి ఇంజనీరింగ్, లా కళాశాల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

– పెద్దపల్లి/పెద్దపల్లి టౌన్, ఆంధ్రజ్యోతి 7


సీఎంకు స్వాగతం పలుకుతున్న మంత్రులు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే


సభలో పాల్గొన్న ప్రజలు

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తా

చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం

కొడిమ్యాల, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కృషి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం మం డలంలోని నాచుపల్లి-రామరావుపల్లి గ్రామాల మధ్య రోడ్డుపై ఎఫ్‌డీఆర్ నుంచి మంజూరైన 47 లక్షల రూపాయలతో నిర్మించే బ్రిడ్జ్ పనులను బుధవారం ఎమ్మెల్యే సత్యం శంఖుస్థాపన చేసి ప్రారంభించారు. అనంతరం మండలంలోని కొండా పూర్ అనుబంధ గ్రామమైన బొల్లోనిచెరువు గ్రామంలో రెండు వీధుల్లో సీజీఎఫ్ నుంచి మంజూరైన 20 లక్షల రూపాయలతో నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంట ఈఈ రహ్మాన్, డీఈ చంద్రశేఖర్, ఏఈఈ చంద్రశేఖర్, ఎంపీడీవో స్వరూప, ఎంపీవో సలీం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణగౌడ్, పీసీసీ సభ్యుడు మహిపాల్‌రెడ్డి, కేంద్ర సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్ మల్లిఖార్జున్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రాజ నర్సింగరావు, డైరెక్టర్లు గంగరాజం, మల్లేశం, నాగభూషణ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఉన్నారు.

ధర్మపురి క్షేత్రంలో ఘనంగా సుదర్శన హోమం

పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం సుదర్శన హోమం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు నేరెళ్ల మోహనాచార్యా ఆధ్వర్యంలో లోక క్షేమం కోసం, విశ్వశాంతి కోసం నిర్వహించిన హోమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఉపప్ర ధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు ఆయన ను ఘనంగా ఆశీర్వదించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ స్వామి శేష వస్త్రం కప్పి, ప్రసాదాలు అందించారు. ఆయన వెంట టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీఎఫ్‌వో రవిప్రసాద్

అడవుల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

డీఎఫ్‌వో రవిప్రసాద్

జగిత్యాలరూరల్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) వన్యప్రాణులు, అడవుల సంరక్షణ మనందరి బాధ్యత అని డీఎఫ్‌వో రవిప్రాసాద్ అన్నారు. వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవంలో భాగంగా జిల్లా అటవీశా ఖ ఆధ్వర్యంలో జగిత్యాల మండలంలోని అంబారిపేట గ్రామంలో గల ఫారెస్ట్ పార్కులో జడ్పీహెచ్‌ఎస్ అంతర్గాం పాఠశాల విద్యార్థులకు వన్యప్రాణులు, అడవుల సంరక్షణపై డీఎఫ్‌వో రవిప్రసాద్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ అడవులు, వన్యప్రాణులు అంతరిస్తే మానవ మనుగడ ప్రమాదంలో పడుతుం దన్నారు. ఈకార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో పద్మారావు, డీఆర్‌వో శ్రీనివాస్, ఎఫ్ఎస్‌వో సాంబయ్య, శ్రీనివాస్, బీట్ అధికారులు పాల్గొన్నారు.

కథలాపూర్ : అడవికి నిప్పు అంటుకుని అటవీ సంపద ధ్వంసం అవుతున్న నేపథ్యంలో ప్రమాదాల నివారణపై మెట్‌పల్లి ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారి హఫీజొద్దీన్ గ్రామస్థులకు, విద్యార్థులకు బుధ వారం అవగాహన కల్పించారు. మండలంలోని పోతారం, అంబారిపేట బీట్‌ల పరిధిలో ఉన్న అడవికి నిప్పు అంటుకోకుండా చూసే బాధ్యత గ్రామస్థులదేనన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థులకు అటవీ సంపద వల్ల చేకూరు ప్రయోజనాల గురించి వివరించారు. అడవిని ధ్వంసం చేసుకుంటే భవిష్యత్‌లో ఉష్ణోగ్రతలు పెరిగి, ఆక్సిజన్ లేకుండా పోతుందని చెప్పారు. ఈ సందర్భంగా బీట్ అధికారులు శివరాజ్, శ్రావణ్ , గ్రామస్థులు ఉన్నారు.

జిల్లా వ్యాప్తంగా స్వల్ప భూకంపం

జగిత్యాల అర్బన్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణంలో బుధవారం భూమి స్వల్పంగా కంపించింది. పట్టణంలోని పలు ప్రాంతాల్లో భూమి కంపించగా ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. పట్టణంలోని కరీంనగర్ రోడ్డు, కృష్ణానగర్, విద్యానగర్, ఇస్లాంపుర, ఉస్మాన్‌పుర తదితర ప్రాంతాల్లో నాలుగు సెకండ్ల పాటు భూమి కంపించిందని ప్రజలు తెలియ జేశారు. బుధవారం ఉదయం 7:27 నిమిషాల ప్రాంతంలో భూమి కదిలిన ట్టు అనిపించిందని, దీంతో ఏం జరుగుతుందో అని ప్రజలు భయాందోళ నకు గురయ్యారు.

మల్యాల: మండలంలోని మల్యాల, నూకపల్లి, రామన్నపేట, సర్వాపూర్, బల్వంతాపూర్ తదితర గ్రామాల్లో బుధవారం ఉదయం భూప్రకంపనలు జ నాలను ఆందోళనకు గురి చేశారు. సుమారు మూడు సెకన్ల పాటు వచ్చిన ప్రకంపనలతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఇళ్లల్లోని వస్తువులు, తలుపులు, కిటికీలు, ఎల్రక్టానిక్ వస్తువులు ప్రకంపనలతో కాసేపు ఊగినట్లు పలువురు తెలిపారు.

కొడిమ్యాల : మండల కేంద్రంతో పాటుగా మండలంలోని అప్పారావు పేట, పూడూర్ గ్రామాల్లో బుధవారం ఉదయం 3సెకన్ల పాటు భూమి కం పించినట్లు పలువురు తెలిపారు. మరి కొంత మంది భూమి కంపించడంతో తాము ఆందోళనకు గురైనామన్నారు. భూమి కంపించిన విషయాన్ని ఒకరితో ఒకరు చర్చించుకోవటం వినిపించింది.

భీమారం: భీమారం మండల కేంద్రంతో పాటు మండలంలోని కమ్మరి పేట గ్రామంలో రెండుసార్లు భూకంపం సంభవించింది. ఉదయం 6:40 నిమిషాలకు ఒకసారి, 7:25 నిమిషాలకు మరోసారి భూమి కంపించింది. దీంతో స్థానికులు కలవరపాటుకు గురయ్యారు.

విద్యార్థుల ఖాతాల్లోకి స్కాలర్‌షిప్ డబ్బులు

జగిత్యాల అర్బన్, డిసెంబర్ 4 (ఆంధ్రజ్యోతి) ఈ విద్యా సంవత్సరం నుంచి నేరుగా విద్యార్థుల ఖాతాల్లోకి స్కాలర్‌షిప్ డబ్బులు జమ చేస్తామని జిల్లా అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి అన్నారు. బుదవారం కలెక్టర్ కార్యాలయ సముదాయంలో జిల్లాలోని అన్ని కళాశాలల ప్రిన్సిపాల్‌లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన స్కాలర్‌షిప్ గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు తమ ఆధార్ కార్డును పదవ తరగతిలో ఉన్న విధంగా మార్చుకుని ఆతర్వాత బయో మెట్రిక్ గుర్తింపు పొంది ఈ పాస్‌లో విద్యార్థులు నమోదు చేయాలని, కళాశాల ప్రిన్సిపల్ పరిశీలన అనంతరం షెడ్యుల్ కులాల అధికారులకు సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యులు కులాల అధికారి రాజ్‌కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి సునీత, ఎస్‌కెఎన్‌ఆర్ కళాశాల పిన్సిపల్ అశోక్ పాల్గొన్నారు.

ఐక్యతతోనే హిందూ ధర్మ రక్షణ సాధ్యం

- సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి విశోక తీర్థస్వామిజీ
- బంగ్లాదేశ్ హిందువులకు మద్దతుగా జిల్లా కేంద్రంలో భారీ నిరసన ర్యాలీ



ర్యాలీగా వస్తున్న హిందూ సంఘాలు

జగిత్యాల అగ్రికల్చర్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): హిందూ సమాజం ఐక్యతతోనే హిందూ ధర్మరక్షణ సాధ్యం అవుతుందని సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి విశోక తీర్థస్వామిజీ అన్నారు. బంగ్లాదేశ్‌లో అక్కడి మైనార్టీ హిందువులపై జరుగుతున్న దాడులు, హింసాకాండను నిరసిస్తూ జగిత్యాల హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో వివిధ కులసంఘాలు, ఆధ్యాత్మిక. ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశోక తీర్థస్వామీజీ మాట్లాడుతూ సెక్యులరిజం పేరుతో దేశ ప్రజలను చేతగాని వాళ్లగా తయారుచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం బొట్టుపెట్టుకుంటేనో, గుడికి వెళ్తేనో, వ్రతాలు, నోములు చేస్తేనో హిందువులు కాదని, ధర్మానికి హాని కలిగితే నిలబడే వారే నిజమైన హిందువులన్నారు. నిజామాబాద్‌లో తమ ఆశ్రమం చుట్టుపక్కల హిందువేతరుల వల్ల తమకు ఇబ్బంది కలిగిందని, అక్కడి నుంచి తమ ఆశ్రమాన్ని అమ్ముకునే దుర్గతిని గమనిస్తే మనం ఉన్నది హిందూ దేశమేనా అన్న సంశయం కలుగుతుందన్నారు. హిందూ ధర్మం కోసం బంగ్లాదేశ్‌లో పోరాటం చేస్తున్న కృష్ణదాస్ స్వామి లాంటివారు ధర్మరక్షణ కోసం చేస్తున్న పోరాటానికి హీరోలని అభివర్ణించారు. కులాలకతీతంగా నిరంతరంగా హిందూ సమాజం ఐక్యంగా ఉన్నపుడే మన ధర్మానికి ఎలాంటి హానీ జరగదన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అత్యాచారాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని, అక్కడి హిందువులకు పూర్తి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతులు కృష్ణానంద గిరి స్వామి, జగదీశ్వరానంద స్వామి, ఆత్మానంద స్వామితో పాటు స్థానిక పండితులు, హిందూ ధర్మ పరిరక్షక సంఘాల బాధ్యులు, అయ్యప్ప దీక్షా స్వాములు, మహిళలు, దేవాలయ కమిటీల బాధ్యులు పాల్గొన్నారు.

జిల్లాలో పలు చోట్ల స్వల్పంగా కురిసిన వర్షం

జగిత్యాల, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లాలోని పలు చోట్ల బుధవారం స్వల్పంగా వర్షం కురిసింది. జగిత్యాలతో పాటు పలు ప్రాంతాల్లో కొద్దిసేపు వర్షం పడింది. ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని కథలాపూర్‌లో 11.3 మిల్లీ మీటర్లు, బీమారం మండలం మన్నె గూడెంలో 5.3 మిల్లీ మీటర్లు, ఎండపల్లి మండలం గుల్లకోటలో 2.0 మిల్లీ మీటర్లు, జగిత్యాల, ఇబ్రహీంపట్నం మండలం గోదూరులో 0.5 మిల్లీ మీటర్లు వర్షం కురిసినట్లు రికార్డు నమోదైంది.

'అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలి'

రాయికల్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ సేవలను ప్రతి ఒక్క కుటుంబం వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. రాయికల్ మున్సిపల్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ అంగన్‌వాడీలో ప్రీ స్కూల్‌కు నమోదు చేసుకుని ఆట, పాటలతో విద్య అభ్యసిస్తూ కండరాల అభివృద్ధికి, పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతూ తక్కువ బరువుతో ఉన్న పిల్లలకు హెల్త్ చెకప్‌లు చేయిస్తున్నామన్నారు. ప్రతి ఒక్క పిల్లలను మొదటగా అంగన్‌వాడీ సెంటర్‌కు పంపాలని, వారికి ప్రభుత్వం ఇచ్చే ప్రతి ఒక్క సేవ అందుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వల్లకొండ మహేష్, తురగ శ్రీధర్ రెడ్డి, సీడీపీవో మమత, ఉప్పుల రమాదేవి పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ వినూత్నరెడ్డి


డాక్టర్ తాటిపర్తి వినూత్నరెడ్డి

జగిత్యాల, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జగిత్యాలకు చెందిన డాక్టర్ తాటిపర్తి వినూత్న రెడ్డి ఎన్నికయ్యారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అనుబంధ విభాగం ఎన్నికల ఫలితాలు బుధవారం విడుదల అయ్యాయి. ఈ ఎన్నికల్లో జగిత్యాల పట్టణానికి చెందిన వినూత్న రెడ్డి 8,642 ఓట్లతో విజయం సాధించారు. ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సోదరుడు తాటిపర్తి దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మీ దంపతుల కుమార్తె అయిన వినూత్నరెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కర్నాటకలోని ముమ్నాబాద్‌లో బీడీఎస్ పూర్తి చేసిన వినూత్న రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు ఆర్యవైశ్య సంఘ నాయకుల జిల్లా గంగాధర్, ఇతరులు హర్షం వ్యక్తం చేశారు.

జగిత్యాల పట్టణ అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్


వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల అర్బన్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణాన్ని నాలుగు వైపులా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.

బుధవారం పట్టణంలోని 32వ వార్డులో రూ.10.5 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ, స్లాబ్ పనులకు మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతితో కలిసి భూమిపూజ అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక పట్టణంలోని కాంట్రాక్టర్లకు రూ.5 కోట్ల పెండింగ్ బిల్లులు ఇప్పించామని, పట్టణాన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి పథంలో ముందుకు వస్తున్నానని, అందుకు ముఖ్యమంత్రి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని, ఎమ్మెల్యే త్వరలో రైతుబంధు నిధులు మంజూరవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు కూసరి అనిల్, పిట్ట ధర్మరాజు, పాంబాల రాం కుమార్, జుంబర్తి రాజ్ కుమార్, కూతురు రాజేష్, నాయకులు కొలగాని సత్యం, కూతురు శేఖర్, గట్టు రాజు, ప్రభాత్ సింగ్ ఠాకూర్, భిక్షపతి, పవన్ గౌడ్, చిట్ల మనోహర్, ఏనుగుల రాజు, వెంకన్న, నర్సయ్య పాల్గొన్నారు.

● గట్టుమల్లన్న ఆలయ అభివృద్ధికి కృషి

జగిత్యాలరూరల్ : గట్టు మల్లన్న ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తిగ్రామంలో గల గట్టుమల్లన్న దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వెల్దుర్తి, నర్సింగాపూర్, గొల్లపల్లె, వంజరిపల్లె గ్రామ ప్రజలు శ్రమదానం చేసి గుట్టపైకి మెట్లనిర్మాణం చేపట్టడం గొప్ప విషయమన్నారు. పల్లె దవాఖానా, పశువుల దవాఖా నాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి గ్రామాలను అభివృద్ధి చేస్తానన్నారు. మాజీ సర్పంచ్‌లు ప్రవీణ్, ప్రకాశ్, మాజీ ఉపసర్పంచ్ తిరుపతి, వెంకటేష్, మాజీ ఎంపీటీసీ మమ తశంకర్, నాయకులు సదా శివరావు, నరేందర్‌రావు, శ్రీనివాస్ ఉన్నారు.

అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

యైటింక్లయిన్‌కాలనీ, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): ఎన్‌టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన పోరకండ్ల మల్లారెడ్డి(50) మృతదేహం పూర్తిగా కాలిపోయి, కుళ్లిన స్థితిలో పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. కాలనీ నుంచి ఆర్‌ఎఫ్‌సీఎల్ వెళ్లే దారి చెట్ల పొదల్లోని డంప్‌యార్డులో ద్విచక్రవాహనం దహనం చేసి అతనూ ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. అన్నపూర్ణ కాలనీకి చెందిన మల్లారెడ్డి సెంటినరీ కాలనీలోని రెస్టారెంట్‌లో రిసెప్షనిస్టుగా పనిచేస్తున్నాడు. ఈనెల 1న రెస్టారెంట్ నుంచి పని ముగించుకుని వెళ్లిన మల్లారెడ్డి కనిపించకుండా పోయాడు. ఆయన కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు 3వ తేదీన రామగిరి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కాగా, మేకల కాపరి గుర్తించడంతో బుధవారం ఘటన వెలుగు చూసింది. పూర్తిగా కాలిపోయిన స్థితిలో కేవలం ఛాతీ, చేతులు, తల భాగం మాత్రమే ఉండగా కాళ్లు కుక్కలు తిన్న ఆనవాళ్లు ఉన్నాయి. 1వ తేదీన రాత్రి పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రామగిరి పోలీసులు పంచనామా నిర్వహించి గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. కుమార్తె సాహితి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై కేసు

రుద్రంగి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి) భూమి పట్టా చేపిస్తానని చెప్పి పలుమార్లు డబ్బులు వసూలు చేసి బెదిరించిన తిరుపతి అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి నట్లు చందుర్తి సర్కిల్ సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రంగికి చెందిన శీలం పద్మ, హనుమక్క అనే మహిళలకు వారసత్వంగా వస్తున్న భూమి వివాదంలో ఉండగా మధ్యలో పెద్ద మనిషిగా వచ్చిన తిరుపతి రూ.లక్ష ఇస్తేనే పద్మ పేరుపై రిజిస్ట్రేషన్ చేపిస్తానని బెదిరించిన దానిపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

ఇంగ్లీష్ మేడ్ ఈజీ..



జంగపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల


ప్రతిభ కనబరిచిన విద్యార్థినులతో పాఠశాల ఎచ్ఎం శారద, ఉపాధ్యాయులు

- జంగపల్లి ప్రభుత్వ పాఠశాలకు టెడ్-ఎడ్ లైసెన్స్
- విద్యార్థులకు ఆంగ్లభాషపై పట్టు, విషయ పరిజ్ఞానం పెంపొందించేందుకు కృషి
- గ్రామీణ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయికి ఎదిగేందుకు తొలిమెట్టు

గన్నేరువరం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు ఆంగ్లభాషలో ప్రావీణ్యం, విషయ పరిజ్ఞానం, అవగాహన కల్పించేందుకు అంతర్జాతీయంగా పలు దేశాల్లో టెడ్-ఎడ్ (టెక్నాలజీ ఎంటర్‌టైన్‌మెంట్ ఆఫ్ డిజైన్ ఎడ్యుకేషన్) కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని జంగపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎంపికైంది. రాష్ట్రంలోని కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు టెడ్-ఎడ్ లైసన్స్ పొందినప్పటికీ ప్రభుత్వ పాఠశాలలు ఇప్పటివరకు ఇలాంటి కార్యక్రమాలకు ఎంపిక కాలేదు. జంగపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మొట్టమొదటిసారి ఈ అవకాశం లభించింది. టెడ్-ఎడ్ ప్రోగ్రాంలో 8,9,10వ తరగతుల విద్యార్థులకు ఆంగ్ల భాషలో పట్టు సాధించేందుకు సొంత ఆలోచనలతో విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేలా వారిలోని ప్రజ్ఞ, ప్రతిభను వెలికితీసే వేదికగా టెడ్-ఎడ్ కార్యక్రమాలు చేపడుతోంది.

● విద్యార్థుల సొంత ఆలోచనలతో..

విద్యార్థులకు ఉన్న సొంత ఆలోచనలతో ఆంగ్లభాషపై పట్టు, విషయ పరిజ్ఞానం ప్రదర్శిస్తూ విద్యార్థులు మాట్లాడుతుండగా చిత్రీకరించిన వీడియోలను టెడ్-ఎడ్ కార్యక్రమంలో ప్రదర్శిస్తారు. టెడ్- ఎడ్‌కు ఎంపికైన విద్యార్థులు గ్రామస్థాయి నుంచి ప్రపంచ స్థాయిలో ఆంగ్ల భాషలో పట్టు సాధించడమే కాకుండా భవిష్యత్‌లో విదేశాలలో ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు ఉపయోగకరంగా ఉండేందుకు టెడ్-ఎడ్ వేదిక కానుంది. జంగపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద ప్రోత్సాహంతో ఉపాధ్యాయులు శ్రీనివాస్, వసుంధర, రాజమౌళి విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహించారు. 2021 నుంచి జంగపల్లి పాఠశాల పేరుతో యూట్యూబ్, ఫేస్‌బుక్ ఛానల్ ఏర్పాటు చేసి అందులో విద్యార్థుల వీడియోలు అప్‌లోడ్ చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యారులతో ఆంగ్ల భాషపై చిత్రీకరించిన 345 వీడియోలను టెడ్-ఎడ్ లైసన్స్ పొందిన జిల్లా కేంద్రంలోని పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఇటీవల ప్రదర్శించారు. అందులో రెండు జంగపల్లి పాఠశాల విద్యార్థుల వీడియోలను ఎంపిక చేశారు. జంగపల్లి పాఠశాల విద్యార్థులు కనబరచిన అత్యుత్తమ ప్రతిభతో పాఠశాలకు టెడ్-ఎడ్ లైసన్స్ లభించింది.

● టెడ్-ఎడ్ లైసెన్స్ పొందడం గర్వకారణం

- కొత్తపల్లి శారద, ప్రధానోపాధ్యాయురాలు



ప్రభుత్వ పాఠశాలకు ప్రథమంగా టెడ్-ఎడ్ లైసన్స్‌ను జంగపల్లి జడ్పీ హైస్కూల్ పొందడం గర్వకారణంగా ఉంది. మా పాఠశాల ఉపాధ్యాయులు చేసిన కృషి వల్లే ఇది సాధ్యమైంది. టెడ్-ఎడ్ కార్యక్రమంతో జిల్లా వ్యాప్తంగా అన్ని మారుమూల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆంగ్లభాషపై వారికున్న ప్రతిభను వెలికితీసి మరింత శిక్షణ ఇవ్వడానికి కృషి చేస్తాం.

మారుమూల విద్యార్థులకు గుర్తింపు

- జి శ్రీనివాస్, ఉపాధ్యాయుడు



మారుమూల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు టెడ్-ఎడ్ ప్రోగాంకు ఎంపికైతే వారికి ప్రపంచ స్థాయిలో 130 దేశాల్లో గుర్తింపు లభిస్తుంది. ఆంగ్ల భాషపై పట్టు సాధించడానికి వారి ప్రతిభను గుర్తించి వీడియోలను తీసి యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేయడం విద్యార్థుల్లో మరింత ఆసక్తి పెంచింది.

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే..

- సాత్విక, హాసిని, విద్యార్థినులు



మా పాఠశాలకు టెడ్-ఎడ్ లైసెన్స్ రావడం చాలా సంతోషంగా ఉంది. మా టీచర్లు ఆంగ్ల భాషపై పట్టు సాధించేలా శిక్షణ ఇస్తున్నారు. వారి కృషితోనే ఇటీవల జరిగిన పోటీల్లో ప్రతిభచూపాం. ఈనెల 9న జిల్లా కేంద్రంలో జరగనున్న టాప్ 20లో మేము పాల్గొంటున్నాం.

ఒకరిపై గొడ్డలితో దాడి

శంకరపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం మెట్‌పల్లి గ్రామంలోని ఓ వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన వారు గొడ్డలితో దాడి చేసిన సంఘటన బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెట్‌పల్లి గ్రామానికి చెందిన అంతడుపుల గణేష్‌పై అదే గ్రామానికి చెందిన అంతడుపుల లక్ష్మి, ఆమె కుమారుడు తిలక్‌సాయి గొడ్డలితో దాడి చేశారు. ఈ దాడిలో గణేష్ కుడి చెవికి గాయమైంది. వెంటనే అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దారిదోపిడీ ఘటనలో నలుగురి రిమాండ్

సిరిసిల్ల క్రైం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణం గాంధీచౌక్ వద్ద ఓ వ్యక్తిని అటకాయించి దారిదోపిడీకి పాల్పడిన సిరిసిల్ల పట్టణం పద్మనగర్‌కు చెందిన అలువాల ప్రశాంత్, సంజీవయ్య నగర్‌కు చెందిన కొండ శేఖర్, రాకమ్ భరత్, తుడిచెర్ల నిఖిల్‌ను బుధవారం రిమాండ్‌కు తరలించామని టౌన్ సీఐ కె. కృష్ణ తెలిపారు. ఈ నెల 1న రాత్రి సిరిసిల్ల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ఓ వైన్ షాప్‌లో కొల్లమద్ది భాను ప్రసాద్ అనే వ్యక్తి మద్యం కొనుగోలు చేసేందుకు వెళ్తుండగా నలుగురు వ్యక్తులు అటకాయించి బెదిరించి రూ.8 వేలు ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామని సీఐ తెలిపారు. వారి వద్ద రూ. 2వేల నగదు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

రగుడులో రెండిళ్లలో చోరీ

సిరిసిల్ల క్రైం, డిసెంబరు4(ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల అర్బన్ పరిధిలోని రగుడులో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. రగుడులోని గుగ్గిళ్ల ముత్తయ్య ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి కూతురు ఇంటికి వెళ్లాడు. దొంగలు ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న 8 తులాల బంగారం, 60తులాల వెండి అభరణాలు, రూ.44వేల నగదు ఎత్తుకెళ్లారు. బుధవారం ముత్తయ్య పోలీసులకు సమాచారం అందించాడు.ఇదే గ్రామంలో తాళం వేసి ఉన్న మరో ఇంట్లో దొంగలు చోరీ చేసినట్లు టౌన్ సిఐ కె. కృష్ణ తెలిపారు.

మాతాశిశు సంరక్షణ కేంద్రంలో స్టాఫ్‌నర్స్ అనుమానాస్పద మృతి


చెరుకు సమ్మక్క(ఫైల్)

కరీంనగర్ క్రైం/సుభాష్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మాతా శిశు ఆసుపత్రిలో విధి నిర్వహణలో ఉన్న ఈఎన్ఎం స్టాఫ్ నర్స్ చెరుకు సమ్మక్క(33) బుధవారం తెల్లవారు జామున ఆసుపత్రిలోని రెస్ట్‌రూంలో అనుమానాస్పద స్థితిలో మరణించింది. వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంతోనే ఆమె మరణించిందని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. మృతురాలి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామడుగు మండలం గుండి గ్రామానికి చెందిన సమ్మక్క ప్రస్తుతం కొత్తపల్లి మండలం రేకుర్తిలో నివాసం ఉంటూ 8 సంవత్సరాలుగా కరీంనగర్ మాతా శిశు ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తోంది. మంగళవారం నైట్ డ్యూటీ కావటంతో సమ్మక్కను రాత్రి 8:45 గంటలకు ఆమె భర్త ద్విచక్రవాహనంపై ఆసుపత్రి వద్ద దింపి ఇంటికి వెళ్లాడు. రాత్రి 10:25 గంటలకు సమ్మక్క ఆమె భర్త తిరుమల్‌తో ఫోన్‌లో మాట్లాడింది. బుధవారం ఉదయం 7:30 గంటలకు సమ్మక్కతో కలిసి పనిచేసే తోటి ఏఎన్ఎం తిరుమల్‌కు ఫోన్ చేసి మీ భార్య రెస్ట్‌రూంలో మాట్లాడకుండా స్పృహలేకుండా పడి ఉందని సమాచారం ఇచ్చింది. వెంటనే తిరుమల్ ఆసుపత్రికి వెళ్ళిచూడగా తన భార్య సమ్మక్క ఐసీయూలో స్ట్రెచర్‌పై చనిపోయి ఉంది. అక్కడి తోటి నర్సులను అడగగా సమ్మక్క డ్యూటీ చేస్తుండగా మంగళవారం రాత్రి 12 గంటల ప్రాంతంలో తనకు నలతగా ఉందని, కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటానని చెప్పి రెస్ట్‌రూంలోకి వెళ్లి పడుకుందని చెప్పినట్లుగా మృతురాలి భర్త పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. బుధవారం ఉదయం రెస్ట్‌రూం శుభ్రం చేసేందుకు వెళ్లిన మహిళ చూడగా సమ్మక్క కదలకుండా ఉండటాన్ని గమనించి నర్సులకు తెలిపింది. డ్యూటీ డాక్టర్ వచ్చి పరీక్షించగా అప్పటికే ఆమె మరణించినట్లుగా నిర్ధారించినట్లు తెలిపారు. డ్యూటీలో ఉన్న ఆసుపత్రి ఉద్యోగులను విచారించి, సీసీ కెమెరాలను పరిశీలించి తన భార్య సమ్మక్క మృతిపై న్యాయం చేయాలని మృతురాలి భర్త తిరుమల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని టూటౌన్ పోలీసులు తెలిపారు.

● సిబ్బంది నిర్లక్ష్యం లేదు

-జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ వీరారెడ్డి

సమత రక్తహీనతతో బాధపడుతున్నట్లుగా తెలిసింది. అదే సమస్యతో మరణించింది. ఇందులో డాక్టరు, సిబ్బంది నిర్లక్ష్యం లేదు. సీసీ పుటేజీలను కూడా పరిశీలించాం. స్టాఫ్ నర్స్ మృతిచెందిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. కలెక్టర్ వెంటనే స్పందించి మృతురాలి ఇద్దరు పిల్లలకు చెరో లక్ష రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తామని హామీ ఇచ్చారు. ఆసుపత్రిలో ఏమైనా ఉద్యోగావకాశాలు వస్తే మృతురాలి భర్తకు ప్రాధాన్యత ఇస్తాం.

● మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలి...

విధి నిర్వహణలో ఉండి అనారోగ్యంతో మరణించిన సమ్మక్క కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. బుధవారం ఆసుపత్రిలో మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఘటనపై న్యాయ విచారణ జరిపి ఆ కుటుంబానికి 25లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కలెక్టర్ ఆదేశాలతో అక్రమ నిర్మాణాల కూల్చివేత


నిర్మాణాలను కూల్చివేస్తున్న అధికారులు

రుద్రంగి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) రుద్రంగి మండల కేంద్రంలో 428 సర్వే నెంబర్లో ప్రభుత్వ భూములలో అక్రమంగా నిర్మించిన ఇంటి నిర్మాణాలను జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బుధవారం సాయంత్రం కూల్చేశారు. బుధవారం ఉదయం ఏటీసీ కళాశాల నిర్మాణ కోసం స్థల పరిశీలన సమయంలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన ఇళ్లను గుర్తించిన జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆర్డీఓ రాజేశ్వర్, తహసీల్దార్ శ్రీలతకు వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆదేశించారు. ఎక్స్‌కావేటర్ సహాయంతో అక్రమ నిర్మాణాలను పోలీసులు బందోబస్తు మధ్య తొలగించారు.

స్థానికత ఆధారంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలి

● ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పర్వతరెడ్డి



మాట్లాడుతున్న ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పర్వతరెడ్డి

జగిత్యాల అగ్రికల్చర్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): స్థానికత ఆధారంగానే ఉపాధ్యాయుల సర్దుబాటు జరిగేలా చూడాలని స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు పర్వత రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్టీయూ భవన్‌లో సంఘ జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పర్వతరెడ్డి మాట్లాడుతూ 317జీవో బాధితుల సమస్యల పరిష్కారానికి వేసిన మంత్రివర్గ ఉపసంఘంతో ఒరిగిందేమిలేదని, కేవలం కాలయాపన మాత్రమే జరిగిందన్నారు ఎన్నికల హామీ మేరకు స్థానికత కోల్పోయి ఇతర జిల్లాలకు కేటాయించబడిన ఉపాధ్యాయులను స్థానిక జిల్లాలకు కేటాయించి న్యాయం చేయాలన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం తక్షణమే అమలు చేయడం ద్వారా రూ.200కోట్లు ప్రభుత్వానికి ఆదాయం చేకూరుతుందన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కరించడంతో పాటు, తమిళనాడు తరహాలో సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించడంతో పాటు, ఎస్జీటీ ఉపాధ్యాయులకు పనిభారం తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా బాధ్యులు మచ్చ శంకర్, భైరం హరికిరణ్, బాధ్యులు సదయ్య, శనిగరపు రవి, రవీందర్, భూమయ్య, బండి శ్రీనివాస్, మేకల ప్రవీణ్, శివరామకృష్ణ, అఖిల్, రవూఫ్, తిరుపతి చారి, రాజేష్, ప్రభాకర్, వెంకటేష్, గంగాధర్ తో పాటు ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

వృద్ధుడి అదృశ్యం

కరీంనగర్ క్రైం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ కోతిరాంపూర్ ప్రాంతానికి చెందిన పెంచాల ప్రభాకర్‌రావు(70) అనే వృద్ధుడు నవంబరు 29 నుంచి కనపడకుండా పోయాడని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశామని ఒకటో టాణా పోలీసులు తెలిపారు. ప్రభాకర్‌రావు నవంబరు 29న ఉదయం 10 గంటలకు కరీంనగర్ రూరల్ మండలం వల్లంపహాడ్ గ్రామంలోని తన భూమికి సంబంధించిన విషయంలో కరీంనగర్ రూరల్ టాణాకు వెళ్తున్నట్లుగా చెప్పి వెళ్లి తిరిగి రాలేదని అతని భార్య సరోజన ఫిర్యాదులో పేర్కొంది. ప్రభాకర్‌రావు తన సెల్‌ఫోన్‌ను కూడా ఇంటి వద్దనే వదిలేసి వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ప్రభాకర్‌రావు ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

గంగాధర, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి మండలం ఖాజీపూర్ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మండలంలోని గర్షకుర్తి లో పట్టుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించి డ్రైవర్లు, ట్రాక్టర్ల యాజమానులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై తెలిపారు.

అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు


కొండగట్టులో హోమం నిర్వహిస్తున్న అర్చకులు

మల్యాల, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన-ప్రజావిజయోత్సవాలలో భాగంగా కొండగట్టు శ్రీఆంజనేయస్వామి సన్నిధిలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు, వేదపండితులు స్వామి వారికి విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, మన్యసూక్త హోమం, పంచసూక్తహోమం జరిపారు. అనంతరం సంగీత విభావరి, తదితర కార్యక్రమాలు సాగాయి. ఆలయ పర్యవేక్షకులు హరిహరనాథ్, చంద్రశేఖర్, స్థానాచార్యులు కపీందర్, ప్రధానర్చకులు రామకృష్ణ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

● కొండగట్టు ఆంజనేయస్వామిని బుధవారం హైదరాబాద్ ఇంటలిజెన్స్ ఎస్పీ శిరీష దర్శించుకున్నారు. కుటుంబసమేతంగా వచ్చిన ఎస్పీ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.


కొండగట్టులో ఇంటెలిజెన్స్ ఎస్పీ శిరీశను ఆశీర్వదిస్తున్న అర్చకులు

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కరీంనగర్ క్రైం, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లోని మహారాజ్ బార్ అండ్ రెస్టారెంట్ వద్ద రోడ్డుపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తపల్లి మండలం రేకుర్తిలోని సాలెహ్‌నగర్‌కు చెందిన మెహ్రాజ్ ఖాన్(18) దుర్మరణం చెందాడని రెండో టాణా పోలీసులు తెలిపారు. ఏసీ మెకానిక్‌గా పనిచేస్తున్న మొహ్రాజ్‌ఖాన్ కరీంనగర్‌లో పనిముగించుకుని సాయంత్రం 5 గంటల సమయంలో తన ద్విచక్రవాహనంపై ఇంటికి వెళుతుండగా ఓ కళాశాల బస్సు అతివేగంగా ద్విచక్ర వాహనాన్ని ఓవర్‌టేక్ చేస్తూ ఢీకొట్టడంతో మొహ్రాజ్‌ఖాన్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడని తెలిపారు. ప్రమాదానికి కారణమైన కళాశాల బస్సు డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

శబరిమలకు చేరుకున్న మహాపాదయాత్ర బృందం


శబరిమలకు చేరుకున్న సిరిసిల్ల అయ్యప్ప స్వాముల బృందం

సిరిసిల్ల రూరల్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణం నుంచి కేరళ రాష్ట్రంలోని శబరిమలలోని అయ్యప్ప స్వామి దేవాలయానికి అయ్యప్పస్వాములు చేపట్టిన మహాపాదయాత్ర 49వ రోజు బుధవారం శబరిమలకు చేరుకుంది. సిరిసిల్ల పట్టణంలోని శ్రీహరిహరిపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి రాచ విద్యాసాగర్ గురుస్వామి నేతృత్వంలో ప్రయాకర్‌రావు మధుసూధన్‌గురుస్వామి అధ్వర్యంలో 20 మంది అయ్యప్ప దీక్షా దారులు మహాపాదయాత్ర చేపట్టారు. అక్టోబరు 17న ప్రారంభమైన ప్రాదయాత్ర తెలంగాణ రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మీదుగా కేరళ రాష్ట్రంలోని కుమ్లీ గామ్‌లకు 47 రోజులకు అయ్యప్ప స్వాములు ఎన్నో ఒడిదొడుకులను చేధించుకుంటూ శబరిమలకు చేరుకున్నారు. అయితే అయ్యప్ప దీక్షదారులకు సిరిసిల్ల అయ్యప్ప దేవాలయం గురుస్వామి అక్కడికి వెళ్లి స్వాములందరికీ ఇరుముడులు కట్టివచ్చారు. అక్కడ ఫెంగస్ తుఫాన్ రావడంతో భారీ వర్షాలు కురుస్తున్నాయని అయ్యప్ప స్వాములు తెలిపారు. వర్షంలోనే ఇబ్బందులు ఎదుర్కొంటూ యాత్ర పూర్తి చేసినట్లు తెలిపారు. 1300 కిలోమీటర్ల దూరం 49 రోజుల మహాపాదయాత్ర చేసి బుధవారం శబరిమలకు చేరుకుని అయ్యప్పస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నట్లు అయ్యప్ప స్వాములు తెలిపారు. పాదయాత్రలో పలు ఆలయాలను దర్శించుకున్నట్లు తెలిపారు. ఈ మహాపాదయాత్రలో గురుస్వాములు పాల్గొన్నారు.

గురుకుల కళాశాలను సందర్శించిన విద్యా కమిషన్ సభ్యులు


తాటిపల్లి గురుకులంలో అధ్యాపకులకు సూచనలిస్తున్న సభ్యులు

మల్యాల, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను బుధవారం విద్యా కమిషన్ సభ్యులు ప్రొ.విశ్వేశ్వర్ సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి హాస్టల్‌ను పరిశీలించారు. డైనింగ్‌హాల్, మరుగుదొడ్లు, స్టోర్‌రూం తదితరవి తనిఖీ చేసి భోజన తయారీకి సంబంధించి సూచనలు చేశారు. విద్యార్థులకు అందించే ఆహారం, ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటి స్తూ నాణ్యతతో భోజనం అందించాలన్నారు. శుచి, శుభ్రత పాటించాలన్నారు. స్నానాల గదులు, మరుగుదొడ్లు నిరంతరం పరిశు భ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కమిషన్ సభ్యుని వెంట జిల్లా కోఆర్డినేటర్ మహేశ్, ప్రిన్సిపాల్ మానస అధ్యాపకులు ఉన్నారు.

'రూ. 2లక్షలపైన తీసుకున్న రైతులకు రుణమాఫీ చేయాలి'

హుజూరాబాద్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): వివిధ బ్యాంకుల్లో రైతుల వ్యవసాయ అవసరాల నిమిత్తం రూ.2లక్షల కంటే ఎక్కువ రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర కర్షక రైతు అభివృద్ధి సమితి నాయకులు బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఒక కుటుంబంలో రూ. 2లక్షలకు పైగా బ్యాంకుల్లో అప్పు తీసుకుంటే వారికి రుణమాఫీ కాలేదన్నారు. రైతులు రెండు లక్షల కంటే ఎక్కువగా ఉన్న డబ్బులను కట్టడానికి సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వం ఇచ్చే రూ. 2లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సమ్మిరెడ్డి, బక్కారెడ్డి, మల్లారెడ్డి, రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సభలో పాల్గొన్న ప్రజలు

ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- పదేళ్లలో చేయనిది.. పది నెలల్లో చేసి చూపించాం
- రామగుండంలో ఎయిర్ పోర్టు
- మంథనిలో కోకాకోలా ఫ్యాక్టరీ
- శాతవాహనలో ఇంజనీరింగ్, లా కళాశాలలు ఏర్పాటు చేస్తాం
- పెద్దపల్లి యువ వికాసం సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- సభ సక్సెస్‌తో కాంగ్రెస్‌లో జోష్

అన్ని వర్గాలకు అండగా నిలిచాం

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

బీఆర్ఎస్ పదేళ్లలో చేయనిది.. పది నెలల్లో చేసి చూపించామని, అన్ని వర్గాలకు అండగా నిలిచామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యువ వికాసం బహిరంగ సభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లిలో ఆర్టీసీ బస్ డిపో, 1024.90 కోట్ల రూపాయలతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు వేదికపై నుంచి శంకుస్థాపన చేశారు. 9 వేల మంది గ్రూపు 4, అసిస్టెంట్ సివిల్ సర్జన్లు, సింగరేణి ఉద్యోగులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. స్కిల్ యూనివర్సిటీ కోసం ఏడు ఏజెన్సీలతో ఒప్పందం చేసుకుని, డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్, సీఎం కప్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కొత్తగూడెం, పాల్వంచలో సింగరేణిలో ఉద్యోగా ల కోసం మొదలైన పోరాటం ప్రత్యేక తెలంగాణకు దారి తీసిందన్నారు. డాక్టర్ చిన్నా రెడ్డి 2001లో సోనియాగాంధీకి 42 మంది ఎమ్మెల్యేలతో లేఖ ఇచ్చి మలి విడత ఉద్యమాన్ని ప్రారంభించారని తెలిపారు. కరీంనగర్ అంటేనే సోనియా గాంధీ గుర్తుకు వస్తారని, 2004లో కరీంనగర్‌లో తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చేందుకు తెలంగాణ ఇస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, మంత్రిగా శ్రీధర్ బాబు ఉన్నారు కాబట్టే నేడు జిల్లాకు 1,024 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. స్థానిక నాయకులు ఇచ్చిన నివేదిక పరిశీలించి సానుకులంగా నిర్ణయం



తీసుకుంటామన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలకు సాగునీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు తయా రు చేస్తున్నామని తెలిపారు. రామగుండానికి ఎయిర్ పోర్టు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. కరీంనగర్ శాతావాహన విశ్వవిద్యాలయానికి ఇంజినీరింగ్, లా కళాశాల మంజూరు చేస్తామని, మంథనికి కోకాకోలా ఫ్యాక్టరీని తీసుక వస్తామన్నారు.

● 45 నిమిషాలపాటు ప్రసంగం

బీఆర్ఎస్ పదేళ్ల కేసీఆర్ పాలనపై మండిపడుతూనే, కేంద్ర మంత్రులు, 56 వేల ఉద్యోగాలు, రుణమాఫీపై సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి 45 నిమిషాల పాటు ప్రసంగించారు. ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి ప్రస్తావించారు. గతంలో వలే గాకుండా సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్షాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల గురించి మర్యాదగా మాట్లాడడం గమనార్హం.

● భారీగా తరలివచ్చిన జనం

ఈ సభకు పెద్ద ఎత్తున జనం తరలి వచ్చారు. వివిధ జిల్లాల నుంచి గ్రూపు 4 ఉద్యోగులతోపాటు ఇతర ఉద్యోగాలు పొందిన వారిని ఆర్టీసీ బస్సుల్లో తరలించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా నలుమూలల నుంచే గాకుండా, కరీంనగర్, జగిత్యాల, మంచిర్యాల, తదితర జిల్లాల నుంచి జనాలను తరలించారు.

సభకు వచ్చిన వారికి కుర్చీలు సరిపోకపోవడంతో జన మంతా వేదికకు ఎడమవైపు నిలబడి సీఎం, మంత్రుల ప్రసంగాలను ఓపికతో విన్నారు. సభకు అధికార యంత్రాంగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా జనాల్ని తరలించడంలో కాంగ్రెస్ కార్యకర్తల్లో జోష్ పెరిగింది. సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రు లు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ సలహా దారులు హర్కార వేణుగోపాల్‌రావు, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణారావు, రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్, డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, ఎమ్మెల్సీలు టి జీవన్‌రెడ్డి, తానిపర్తి భానుప్రసాద రావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు మినుపాల ప్రకాశ్ రావు, ఈర్ల స్వరూప, గోపగాని సారయ్య గౌడ్ పాల్గొన్నారు.

రాహుల్‌ను ప్రధానమంత్రిని చేయాలి

టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్



పెద్దపల్లిటౌన్, (ఆంధ్రజ్యోతి): రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని మహేష్ కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. నిధులు, నీళ్లు నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం తెలంగాణను పదేళ్లపాటు దోపిడీ చేసిందని విమర్శించారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల ఊబీలోకి దించి రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని, అలాంటి రాష్ట్రాన్ని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వర్గం ప్రణాళిక బద్ధంగా తీర్చిదిద్దుతున్నారన్నారు.

11 నెలల్లో 55 వేల ఉద్యోగాలు

జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీ



ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు బాసటగా ప్రజా ప్రభుత్వంలో 11 నెలల్లో 55 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. రైతు రుణాలను సోనియాగాంధీ పూర్తి స్థాయిలో మాఫీ చేశారని, నేడు మరో మారు రాహుల్‌గాంధీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేశారన్నారు.

చిరకాల వాంఛ నెరవేరింది..

విజయరమణారావు, పెద్దపల్లి ఎమ్మెల్యే



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన బస్సు డిపో ఏర్పాటవుతుందన్నారు. నియజకవర్గంలో నాలుగు పోలీస్ స్టేషన్ల ఏర్పాటు, పెద్దపల్లి, సుల్తానాబాద్‌కు బైపాస్ రోడ్లు, పత్తిపాక రిజర్వాయర్‌తోపాటు ఎన్నో అభివృద్ధి పనులకు సీఎం నిధులు కేటాయించారన్నారు. జిల్లా ప్రజల తరుపున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

ఎల్లంపల్లి ద్వారా రాష్ట్రానికి నీరు

మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, రామగుండం ఎమ్మెల్యే



రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ శ్రీపాద ఎల్లం పల్లి ద్వారా యావత్ తెలంగాణకు సాగునీరు, తాగునీరు అందిస్తున్నామన్నారు. రామగుండం నియోజకవర్గంలో పవర్ ప్లాంట్ నిర్మిస్తున్నందుకు సీఎంకు ధన్యవా దాలు తెలిపారు. అమృత్ పథకం, టీయూఎఫ్ఐడీసీ, సింగరేణి నిధుల ద్వారా రామగుండంలో అభివృద్ధి పనులు జరుగుతు న్నాయన్నారు. రామగుండం నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించి ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేయాలని కోరారు.

ధర్మపురికి నిధులు మంజూరు చేయండి

అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ విప్



ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మా ట్లాడుతూ ధర్మ పురి దేవాలయ అభివృద్ధికి గత పాలకులు 500 కోట్ల రూపాయలు ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. ధర్మపురి ఆలయ అభివృద్ధికి 50 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ధర్మపురి సివరేజి లైన్ నేరుగా గోదావరి నదిలో కలుస్తోందని, పవిత్రమైన గోదావరి నది ప్రక్షాళనకు 17 కోట్లు మంజూరు చేయాలని, ధర్మపురి పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని సీఎంను కోరారు.

నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

గడ్డం వంశీకృష్ణ, పెద్దపల్లి ఎంపీ



ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాకు పెద్ద మొత్తంలో నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటా యించారని, ఆయనకు కృతజ్ఞతలు తెలపుతున్నానన్నారు. మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసే బాధ్యత తమపై ఉందన్నారు. రామగుండం ప్రాంతంలో ఆధునిక ఎయిర్ పోర్టు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



యువకులకు నియామక పత్రాన్ని అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి



సీఎంకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు





డ్రోన్ ను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి , యువతులతో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి, పక్కన మంత్రి శ్రీధర్‌బాబు, విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా పెద్దపల్లిలో బుధవారం జరిగిన కాంగ్రెస్ యువ వికాస సభలో సీఎం రేవంత్‌రెడ్డిని కలసిన అల్ఫోర్స్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి

ఘనంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

కొడిమ్యాల, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గుట్టపై ఉన్న లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రథమ వార్షికోత్సవాన్ని వేద పండితులు జగనాథం విష్ణువర్ధనాచార్యులు, ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ ఘనంగా చేపట్టారు. అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు, గ్రామస్థులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయ కమిటీ వారు గ్రామంలోని ప్రధాన వీధుల్లో ప్రత్యేక మైక్‌లను ఏర్పాటు చేశారు.

13 నుంచి బీఎస్సీ ఆనర్స్ సెమిస్టర్ పరీక్షలు

గణేశ్‌నగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఎస్‌యూ పరిధిలోని బీఎస్సీ ఆనర్స్ మొదటి సెమిస్టర్ పరీక్షలు డిసెంబరు 13 నుంచి, మూడో సెమిస్టర్ పరీక్షలు డిసెంబర్ 17నుంచి ప్రారంభం అవుతాయని పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎస్‌వీ శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సెమిస్టర్ పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, మూడో సెమిస్టర్ పరీక్షలను మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

● హోటల్ మేనేజ్‌మెంట్ పరీక్షల షెడ్యూల్ విడుదల

ఎస్‌యూ పరిధిలో హోటల్ మేనేజ్‌మెంట్ ఒకటో, ఐదో సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 13న ప్రారంభమై జనవరి2, 2025 వరకు కొనసాగుతాయని శాతవాహన పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్వీ శ్రీరంగప్రసాద్ తెలిపారు. మొదటి సెమిస్టర్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఐదో సెమిస్టర్ పరీక్షలు మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతాయని తెలిపారు.

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● ఎస్‌యూ వీసీ ఉమేష్‌కుమార్

గణేశ్‌నగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని శాతవాహన విశ్వవిద్యాలయం ఉప కులపతి ఉమేష్ కుమార్ అన్నారు. విశ్వవిద్యాలయంలోని లైబ్రరీ ఆడిటోరియంలో శాతవాహన యూనివర్సిటీ స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్‌ను బుధవారం వీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయ విద్యార్థుల నైపుణ్య అభివృద్ధి కోసం ఈ సెంటర్ ప్రారంభించామన్నారు. ఆచార్య జి దామోదర్ మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. రిజిస్ట్రార్ వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ప్రత్యేక మెళకువలు నేర్చుకొని ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ జాఫర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయంతి, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.హరికాంత్, ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ ఈ మనోహర్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ శిక్షకులు డి విజయ ప్రకాష్, డా. ప్రదీప్‌రాజ్, డా మనోజ్‌కుమార్, హరికృష్ణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌యూ వీసీ ఉమేష్‌కుమార్

సెపక్‌తక్రా పోటీల్లో ఉమ్మడి జిల్లా జట్ల ప్రతిభ

● రన్నరప్‌గా నిలిచిన బాలుర జట్టు

● తృతీయ స్థానం సాధించిన బాలికల జట్టు

కరీంనగర్ స్పోర్ట్స్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14 సెపక్‌తక్రా పోటీల రన్నరప్‌గా ఉమ్మడి జిల్లా బాలుర జట్టు నిలి చింది. బాలికల జట్టు తృతీయ స్థానం సాధించింది. నిజామాబాద్ జిల్లా కామారెడ్డిలో ఈ నెల 1, 2, 3 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 ఎస్‌జీ ఎఫ్ సెపక్‌తక్రా పోటీల్లో జిల్లా జట్టుకు ఆర్ హర్షవర్ధన్, మనోజ్, వివేక్, మాధవరావు, కల్యాణ్‌లు ప్రాతినిధ్యం వహించారు. బాలికల జట్టుకు ఆరా ధ్య, అశ్విత, చైతన్య, శరణ్య, కీర్తన ప్రాతినిధ్యం వహించారు. ఈ జట్టుకు జి కుమార్ కోచ్‌గా, సుమన్ మేనేజర్‌గా వ్యవహరించారు. రాష్ట్రస్థాయిలో ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన జిల్లా జట్లను డీఈవో సీహెచ్ జనార్ధన్ రావు, ఎస్‌జీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి వేణుగోపాల్, డీవైఎస్‌వో బి శ్రీని వాస్‌గౌడ్, జిల్లా సెపక్ తక్రా సంఘం ప్రధాన కార్యదర్శి గనున్న విజ యభాస్కర్ రెడ్డి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, గసిరెడ్డి జనార్ధన్‌రెడ్డి అభినందించారు.

జనవరి1 నుంచి యాసంగికి సాగునీరు

● రైతులు నీటిని పొదుపుగా వాడుకుని సహకరించాలి ● ఈఎన్సీ శంకర్

తిమ్మాపూర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జనవరి 1 నుంచి యా సంగి పంటకు ఎల్‌ఎండీ నుంచి కాకతీయ కాలువ ద్వారా దిగువకు నీటిని విడుదల చేయనున్నట్లు కరీంనగర్ ఇరిగేషన్ ఈఎస్సీ శంకర్ తెలిపారు. బుధవారం మండలంలోని ఎల్‌ఎండీ కాలనీలో గల ఇంజ నీర్ ఇన్ చీఫ్ కార్యాలయంలో ఈఎస్సీ శంకర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం హైదారాబాద్‌లో జరిగిన శివం సమావేశంలో నిర్ణయించిన ప్రకారం నీటి విడుదల చేస్తామన్నారు. ఎల్‌ఎండిలో ప్రస్తుతం 23.732 టిఎంసీలు, ఎంఎంఆర్‌లో 26.73 టిఎంసీల నీరు ఉన్నట్లు తెలిపారు. వివిధ అవసరాలకు పోను ఎల్‌ఎండి, ఎంఎంఆర్‌లో కలిపి కేవలం 24.272 టిఎంసీల నీరు మాత్రమే ఈ సీజన్‌కు ఉంటాయని, దీనికి ఎస్‌ఆర్‌ఎస్‌పి నుంచి 5 టీఎంసీలు వాడుకొనే అవకాశం ఉంటుందని అన్ని కలిపి 29.282 టీఎంసీల నీరు ఈ యాసంగికి విడుదల చేయనున్నట్లు తెలిపారు. బోర్లు, బావుల్లో, చెరువుల్లో, కుంటల్లో కూడా నీటి నిల్వలు బాగానే ఉన్నాయని వాటితో పాటు విడుదల చేస్తున్న నీటిని రైతులు అవసరం మేరకే వినియోగించుకుని చివరి ఆయక ట్టు రైతులకు నీరు వచ్చే విధంగా సహకరించాలని ఈఎస్సీ కోరారు. నీటి లభ్యతను పరిగణలోకి తీసుకొని చివరి ఆయకట్టు రైతులు ఆరుతడి పంటలు వేసుకుంటే బాగుంటుందని సూచిం చారు. ఎల్‌ఎండి నుంచి కాకతీయ కాలువ ద్వారా జనవరి 1 నుంచి మార్చి 31 వరకు నిరం తరం నీటిని విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి డిస్ట్రిబ్యూటరీ కింద ఉన్న చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాలని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశించడం జరిగిందని, దానికి అనుగు ణంగానే చివరి ఆయకట్టుకు నీటిని అందించేం దుకు కృషి చేస్తామని అన్నారు. ఈసారి ఆరు తడులకు నీరు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.




మాట్లాడుతున్న ఈఎన్సీ శంకర్

ప్రభుత్వం 89 మంది లష్కర్‌లను 12 మంది హెల్పర్‌లను నియామ కాలకు మంజూరు ఇచ్చిందని తెలిపారు. ఈ నియామ కాల్లో రోస్టర్ పద్ధతి ప్రకారం నిష్పక్షపాతంగా కోర్టు ఆదేశాల మేరకు నియామకాలు చేపడుతామ న్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈ రాధాకిషన్, ఈఈ నాగభూషణం ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేడు డీఈఈ సెట్ ధ్రువపత్రాల పరిశీలన

తిమ్మాపూర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణసంస్థ(డైట్)లో రెండు సంవత్సరాల డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ మొదటి సంవత్సరం 2024-25లో చేరేందుకు నిర్వహించిన డీఈఈ సెట్-2024లో ఉత్తీర్ణులై ఇప్పటి వరకు ఒరి జినల్ ధ్రువపత్రాల పరిశీలన చేయించుకోని, రెండవ దశలో ప్రవేశం కోరే పాత కరీంనగర్ జిల్లాకు చెందిన అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలు పరిశీలించుకోవాలని డైట్ ప్రిన్సిపాల్ శ్రీరాం మొండయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5 గురువారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల మండలంలోని ఎల్‌ఎండీ కాలనీలోని డైట్‌లో పరిశీలన జరుగుతుం దని తెలిపారు. రెండవ దశ ప్రవేశాలకు ఆప్షన్స్ 7 నుంచి 9 వరకు పెట్టుకోవ చ్చని వివరాలకు డీఈఈ వెబ్‌సైట్‌లో పరిశీలించాలని కోరారు.

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక



తాళ్ల జయశ్రీ

శంకరపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న తాళ్ల జయశ్రీ ఇన్‌స్పైర్ (ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ పర్స్యూట్) కార్యక్రమంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సరిత తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నవంబరు 30, ఈ నెల 1,2వ తేదీల్లో కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ హైస్కూల్లో నిర్వహించిన 12వ ఇన్‌స్పైర్, 52వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన జిల్లాస్థాయి కార్యక్రమంలో (పాస్వర్డ్ బేస్డ్ వేహికిల్ స్టాటర్ సిస్టమ్) పాస్వర్డ్‌తో నడిచే వాహనాల రూపకల్పన గురించి ప్రదర్శించే జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. జనవరిలో జరగబోయే రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ కార్యక్రమానికి ఎంపికైందన్నారు. విద్యార్థిని జయశ్రీని ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

ఎస్సీ వర్గీకరణకు మాదిగలు పోరాడాలి

కొడిమ్యాల, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణసాధనే లక్ష్యంగా మాది గలంతా పనిచేయాలని మాదిగ జేఏసీ మండల గౌరవ అధ్యక్షుడు సురుగు శ్రీను (జగన్)పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. మాదిగ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మాట్లాడుతూ మంద క్రిష్ణ మాదిగ 30 ఏళ్లుగా చేస్తున్న పోరాటానికి ఎస్సీ వర్గీకరణ అమలుకు సుప్రీం కోర్టు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కలిపిస్తూ తీర్పునిచ్చిందన్నారు. అనంతరం మండల మాదిగ జేఏసీ అధ్యక్షుడిగా పర్లపెల్లి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా దుమాల నర్సయ్య, దోమ కొండ నర్సయ్య, ప్రధాన కార్యదర్శులుగా సురుగు శ్రీనివాస్, నేరెళ్ల మహేష్, జనరల్ సెక్రటరీలుగా పర్లపెల్లి ప్రభుదాస్, పర్లపెల్లి ఆనందం, ప్రచార కార్యదర్శిగా ఎలగుర్తి రవి, కార్యదర్శిగా కొత్తూరి స్వామిని నియమించారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం

మెట్‌పల్లి టౌన్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల నియామితులైన కూన గోవర్ధన్‌ను బుధవారం బోయవాడ రైతు మిత్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షులు దొనికెల నవీన్, ఉపాధ్యక్షులు గాజ నడ్పిరాజం, నాయకులు రవి పాల్గొన్నారు.

మెనూ ప్రకారం ఆహారం అందించాలి

మల్లాపూర్, డిసెంబరు, 4 (ఆంధ్రజ్యోతి) : మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని మల్లాపూర్ తహసీల్దార్ వీర్‌సింగ్ సూచించారు. బుధవారం మల్లాపూర్ ఎంపీడీవో జగదీష్‌తో కలిసి కార్యాలయంలో అధికారులు, ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్నం భోజన నిర్వహకులతో కలసి సమావేశం నిర్వహించారు. ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. సీఎం కప్‌లో గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపించాలని ఎంఈవో దామోదర్‌రెడ్డి సూచించారు. అధికారులు, ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు, మధ్యాహ్నం భోజన నిర్వహకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

కలెక్టర్ బి.సత్యప్రసాద్



అయిత్‌పల్లిలో ధాన్యం కొనుగోలును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

పెగడపల్లి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వండి వడ్డించాలని కలెక్టర్ బి.సత్యప్రసాద్ సూచించారు. పెగడపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ స్కూల్‌ను బుధవారం కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల వంట గది, తరగతి గదులను, పాఠశాల పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పట్ల పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. మెనూ ప్రకారం వండి వడ్డించకుంటే ఆయా పాఠశాలల బాధ్యులే శిక్షార్హులవుతారన్నారు. పదవతరగతిలో వంద శాతం ఉత్తీర్ణతకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లాలో వందశాతం ఉత్తీర్ణతకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. ఆయా పాఠశాలల్లో వెనుకబడ్డ విద్యార్థుల పట్ల సబ్జెక్టు వారీగా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఏ విధంగా బోధిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని అయిత్‌పల్లి గ్రామంలోని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని, సన్న వడ్ల కొనుగోలులో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన కొనుగోళ్లు పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం డబ్బుల చెల్లింపుల్లో జాప్యం జరుగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఆర్డీవో మదుసూదన్, డీఈవో కె.రాము, తహసీల్దార్ బి.రవీందర్, ఎంపీడీవో ఎ.శ్రీనివాస్ రెడ్డి, ఎంపీవో మహేందర్ పాల్గొన్నారు.

అసమర్థ పాలనతో మరింత అప్పుల్లోకి రాష్ట్రం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి



సమావేశంలో మాట్లాడుతున్న బోగ శ్రావణి

జగిత్యాల అగ్రికల్చర్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో రాష్ట్రం మరింత అప్పుల ఊబిలోకి కూరుకుపోయిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి విమర్శించారు. జిల్లా కేంద్రంలోని స్థానిక కమల నిలయంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పార్టీ హామీల వైఫల్యాలను ఎండగడుతూ ఛార్జ్‌షీట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రావణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో విఫలమయ్యిందన్నారు. విజయోత్సవాల పేరుతో మరిన్ని అబద్ధాల ప్రచారానికి కార్యాచరణ సిద్ధం చేసుకొని ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని, రైతు భరోసా రాగం ఎత్తి కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. యువ వికాసం కింద విద్యార్థులకు ఇస్తామన్న రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు అమలుకు నోచుకోలేదని, నిరుద్యోగులకు నెలకు రూ.4వేల భృతి జాడేలేదన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

ధర్మపురి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించే యవవికాసం సీఎం బహిరంగ సభకు ధర్మపురి మండలంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం తరలి వెళ్లారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ నుంచి సభకు బయలు దేరి వెళ్లారు. టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, మండల ఉపాధ్యక్షులు వేముల రాజేష్, ఏఎంసీ చైర్‌పర్సన్ చిలుమలు లావణ్యాలక్ష్మణ్, వైస్‌చైర్మన్ సంగ నర్సింహులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుంట సుధాకర్, శ్రీనివాస్, రాజేందర్, సత్యనారాయణ, ప్రసాద్ పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్ : పెద్దపల్లిలో జరిగిన సీఎం రేవంత్‌రెడ్డి యువవికాసం సదస్సుకు బుధవారం జగిత్యాల అర్బన్, రూరల్ మండలాల మహిళ సంఘాలసభ్యులు తరలివెళ్లగా సభ్యులు బయల్దేరుతున్న బస్సులను జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఏపీడీ చరణ్‌దాసు, ఎంపీడీవో రమాదేవి, డీపీఎం వెంకటేష్, ఏపీఎం గంగాధర్, సీసీలు గంగారాం పాల్గొన్నారు.

వన సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

రాయికల్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా రాయికల్ రేంజ్ పరిధిలోని చింతలూరు అటవీ క్షేత్రంలో పాఠశాల విద్యార్థులకు వన సంరక్షణపై బుధవారం అవగాహన కల్పించారు. అటవీ సిబ్బంది విధులు, వనాల సంరక్షణ గురించి వివరించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి.భూమేష్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జి.పద్మ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎస్.మల్లన్న, బీట్ ఆఫీసర్లు రమణా రెడ్డి, సంధ్య, కవిత, రత్నాకర్, పాషా, డ్రైవర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం నిర్వహణపై విచారణ

కథలాపూర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సిరికొండలో ఆధార్ కేంద్రం మంజూరైన స్థానంలో కాకుండా మరో చోట నిర్వహిస్తుండడంపై వచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం డీఆర్‌డీవో అడిషనల్ పీడీ, మండల ప్రత్యేకాధికారి మదన్‌మోహన్ విచారణ చేపట్టారు. మాజీ ఎంపీపీ నాంపల్లి లింబాద్రి ఆధార్ కేంద్రం నిర్వాహకునిపై వారం రోజుల కింద కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్నారు. ఆధార్ కేంద్రం గ్రామ పంచాయతీలో నిర్వహించాల్సి ఉండగా నిర్వాహకుడు సొంత ఇంట్లో కొనసాగిస్తున్నాడని దీంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని లింబాద్రి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన రోజే రాత్రికి రాత్రి గ్రామపంచాయతీకి కేంద్రాన్ని తరలించారని అందుకు పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి సహకరించారని ఆరోపించారు. ఇరువురి వాంగ్మూలం ఏపీడీ నమోదు చేసుకుని కలెక్టర్‌కు నివేదించనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకర్ ఉన్నారు.

పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

ధర్మపురి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగే సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ సందర్భంగా ధర్మపురి మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ నాయకులను ఎస్ఐ ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. డీసీ ఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ అయ్యోరు రాజేష్‌కుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆకుల రాజేష్, జెట్టి రాజన్న వద్దకు వెళ్లి వారందరినీ అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సాయంత్రం వేళలో వారందరిని వదిలి పెట్టారు.

వెల్గటూర్: ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా పెద్దపల్లిలో బుధవారం నిర్వహించిన యువ వికాసం కార్యక్రమంలో భాగంగా పోలీసులు బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో జూపాక కుమార్, మూగల సత్యం, కొప్పుల సాగర్, రవి, తిరుపతి ఉన్నారు.

అవార్డు అందుకున్న అంజనశ్రీ

రాయికల్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): రాయికల్ పట్టణానికి చెందిన బొమ్మకంటి నాగరాజు-గౌతమిల కూతురు బొమ్మకంటి అంజనశ్రీ కూచిపూడి నాట్యంలో ప్రతిభ చాటి అవార్డు అందుకుంది. జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూచిపూడి నాట్యంతో ఆకట్టుకుంది. మంత్రి సీతక్క, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యల చేతులమీదుగా అవార్డు అందుకుంది. అంజనశ్రీని జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరేష్, మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, డ్యాన్స్ మాస్టర్ మచ్చ దేవదాస్ పలువురు అభినందించారు.

మాజీ సీఎం రోశయ్య వర్ధంతి

కోరుట్ల, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : దివంగత మాజీ సీఎం రోశయ్య వర్ధంతి వేడుకలు పట్టణంలో కాంగ్రెస్ శ్రేణుల ఘనంగా నిర్వహించారు, రోశయ్య నిరుపేదల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు. రోశయ్య చిత్రపటంకు పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షుడు రాజం, ఏఎంసీ చైర్మన్ అంజిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, ఉన్నారు.

నాటుసారా విక్రయిస్తే చర్యలు

జగిత్యాలరూరల్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : నాటుసారా విక్రయించిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ సర్వేశ్వర్‌రావు అన్నారు. జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామానికి చెందిన ఇదునూరి చందు నాటుసారా విక్రయిస్తూ పట్టుబడగా కేసు నమోదుచేసి సంవత్సరంపాటు తహసీల్దార్ ఎదుట ప్రవేశపెట్టి లక్ష రూపాయలకు బైండోవర్ చేశారు. మళ్లీ గుడుంబా విక్రస్తుండడంతో బుధవారం సీఐ సర్వేశ్వర్‌రావు చందుకు లక్షరూపాయల జరిమానా విధించారు. నిందితుడు బుధవారం జరిమానా చెల్లించి, జరిమానా కట్టిన రశీదును సీఐ కి అందించారు.

ఆశా కార్యకర్తల ఆందోళన

జగిత్యాల, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని ఆశా కార్యకర్తలు బుధవారం ఆందోళన చేశారు. పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయం ప్రధాన గేటు వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆశా కార్యకర్తలకు రెండేళ్ల క్రితం నిర్వహించిన లెప్రసీ, పల్స్ పోలియో సర్వేల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పాత బిల్లులను చెల్లించిన తరువాత కొత్త సర్వేలు నిర్వహించాలన్నారు. పాత బిల్లులు ఇవ్వకుండా ఈనెల 2వ తేదీ నుంచి మరోమారు లెప్రసీ సర్వే చేయాలని ఆదేశాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందంటూ నినాదాలు చేశారు. ఆశా కార్యకర్తల ఆందోళనకు సీఐటీయూ కార్యకర్తలు సంఘీబావం ప్రకటించి భాగసామ్యం అయ్యారు. అనంతరం డీఎంహెచ్‌వో కందుకూరి ప్రమోద్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కన్వినర్ సులోచన, ఆశా కార్యకర్తలు మమత, సుజాత, లావణ్య, పద్మ, స్వప్న, రజిత, విజయ, జమున, జయ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాల పై అవగాహన కలిగి ఉండాలి : ఎస్సై



సదస్సులో మాట్లాడుతున్న ఎస్సై సతీష్ కుమార్

గొల్లపల్లి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలపై తప్పనిసరిగా అవగాహనను కలిగి ఉండాలని ఎస్సై చిర్ర సతీష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, గంజాయి వల్ల కలిగే అనర్థాలు, సైబర్ మోసాలు, నూతన చట్టాలు పై షీ టీం కళాబృందం దంచే అవగాహన సదస్సును నిర్వహించగా ఎస్సై పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం షీ టీం, యాంటి ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు నిరంతరం పని చేస్తున్నాయన్నారు. విద్యార్థినులు, వివిధ రంగాల్లో పని చేసే మహిళలు, యువతులు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. సామాజిక మాధ్యమాల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫొటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతలకు సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఆయా కార్యక్రమాలపై షీ టీం కళాబృందంచే అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీబాయి, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, షీ టీం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఏఎంసీ పాలక వర్గం తీర్మానం



సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న చైర్మన్, సభ్యులు

కథలాపూర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి గాను రు. 2.5 కోట్లతో పనులు చేపట్టడానికి పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. బుధవారం చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వెయ్యి టన్నుల ధాన్యం నిల్వ సామర్థ్యం గల గోదాం రు. 1.10 కోట్లు, మురికి కాలువ నిర్మాణంకు రు. 50 లక్షలు, చదును చేయడానికి రు. 24 లక్షలు, పబ్లిక్ టాయిలెట్స్‌కు రు. 15 లక్షలు, అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించడానికి రు. 20 లక్షలతో అభివృద్ధి చేయడానికి తీర్మానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో మార్కెట్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. తమ పాలక వర్గం నియామకానికి కృషి చేసిన మార్కెటింగ్ శాఖ మంత్రి, ఎమ్మెల్యే, ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ పులి శిరీషహరిప్రసాద్, డైరెక్టర్లు, కార్యదర్శి రమేశ్, గ్రామ ప్రత్యేకాధికారి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా తిరుపతి



మల్యాల, డిశంబరు 4(ఆంధ్రజ్యోతి): మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా మల్యాలకు చెందిన శనిగారపు తిరుపతి ఎన్నికయ్యాడు. రెండు నెలల క్రితం ఆన్‌లైన్ పద్ధతిలో యువజన కాంగ్రెస్ ఎన్నికలు జరుగగా బుధవారం ఫలితాలు వెలువడ్డాయి. ఇందులో తిరుపతి సమీప ప్రత్యర్థిపై 1260 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. అలాగే యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుని గా రామన్నపేటకు చెందిన వెల్మ కృష్ణరెడ్డి కూడా ఎన్నికయ్యాడు. చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షుడిగా కొనసాగుతున్న కొండగట్టుకు చెందిన ముత్యం శంకర్‌గౌడ్ కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. దీంతో ఎన్నికైన వారిని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇతర కాంగ్రెస్ నాయకులు అభినందించారు.

'రైతులందరికీ రుణమాఫీ చేయాలి'

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్, 4 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికీ చేయాలని బుధవారం మండలంలోని వెల్లుల్ల గ్రామానికి చెందిన రైతులు మెట్‌పల్లి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తమని చెప్పారు. కానీ ప్రభుత్వం నాలుగు విడతల్లో కలిపి గ్రామంలోని 60శాతం మందికి మాత్రమే అయిందన్నారు. వంద శాతం రుణమాఫీ చేయకపోవడంతో మిగిలిన 40శాతం రైతులు కార్యాలయాల చుట్టు తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికలప్పుడు అందరికీ రుణ మాఫీ చేయిస్తమని చెప్పి ఇప్పుడు ఆధార్ కార్డు పేరు తప్పు ఉన్నదని, రేషన్ కార్డులు లేని కొర్రిలు పెట్టడంతో పాటు రెండు లక్షల కంటే ఎక్కువ ఉంటే మాఫీ కాదని తెలిపినందుకు మిగిత రుణాన్ని కట్టారు. అయిన నేటికి రుణమాఫీ కాలేదన్నారు. రైతులు మురళీధర్‌రెడ్డి, చిన్నగంగారెడ్డి, ఏలేటి రాజేష్ పాల్గొన్నారు.

రుణమాఫీపై రైతుల అయోమయం!

- మాఫీ కాని రైతుల ఫిర్యాదులు బుట్టదాఖలు
- రేషన్‌కార్డు లేని రైతులకు నాలుగో విడత మాఫీ

మల్యాల, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): పంటరుణాల మాఫీ పూర్తిస్థాయిలో కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మాఫీ అవుతుందో లేదోననే అయోమయంతో వ్యవసాయ అధికారుల చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నారు. ఇప్పటి వరకు విడతల వారిగా రూ.2 లక్షలలోపే రుణమాఫీ కాగ అందులో అనేక మంది రైతుల వివరాలు తప్పులు అంటూ పక్కనపెట్టేశారు. దీంతో వారంతా రుణమాఫీపై ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మల్యాల మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 4,407 మంది రైతులకు రూ.2లక్షల లోపు రూ.35.50కోట్ల రుణమాఫీ కాగ మొదటి విడతలో 2,647 మంది రైతులకు రూ. 14.25కోట్లు, రెండవ విడతలో 848మంది రైతులకు రూ. 9.76కోట్లు, మూడవ విడతలో 450మందికి రూ.7.31 కోట్లు మాఫీ అయ్యాయి. తాజాగా శనివారం మరో 462 మంది రైతులకు రూ.4.18కోట్లు అయ్యాయి.

● రేషన్‌కార్డు లేని వారికే మాఫీ

మొదటి మూడు విడతల్లో రుణమాఫీ కాకుండా మిగిలిన రైతులందరికీ ప్రస్తుతం మాఫీ అవుతుందని ఎదురుచూసిన రైతులకు నిరాశే మిగిలింది. ఆయా విడతలలో రైతులకు సంబంధించి రేషన్‌కార్డులు లేకపోవడం, ఆధార్‌కార్డు వివరాలు సరిపోల్చకపోవడం, బ్యాంకు వివరాలు తప్పుగా నమోదు కావడం లాంటి అనేక సమస్యలతో మాఫీ కాకుండా పోవడంతో అధికారులు ప్రత్యేకించి 250మంది రైతుల నుంచి ఫిర్యాదులు, వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదించారు. అయితే ఆ ఫిర్యాదులు పక్కన పెట్టగా, రేషన్‌కార్డు లేని రైతుల గ్రూపింగ్ వివరాలు సేకరించి వారికి అది కూడా రూ.2 లక్షల లోపు గల వారికే మాత్రమే మాఫీ అయినట్లు ప్రభుత్వం నుంచి జాబితా వెలువడింది. దీంతో గతంలో తమ ఫిర్యాదులు, వివరాలు అందించిన రైతులు రుణమాఫీలో తమ పేరు లేకపోవడంతో మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్దకు వస్తూ అధికారులను వాకాబు చేస్తున్నారు. ఫిర్యాదులు పరిష్కరించి ప్రతి ఒక్కరికీ రుణమాఫీ అందించాలని కోరుతున్నారు

● ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం

కె.చంద్రదీపక్, మండల వ్యవసాయ అధికారి

పంట రుణమాఫీకి సంబంధించి రైతుల ఫిర్యాదుల పరిష్కారంపై వారి ఆందోళన గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం. ప్రస్తుతం రేషర్‌కార్డు గ్రూపింగ్ అయిన వారికి మాత్రమే రూ.2లక్షల లోపు మాఫీ వివరాలు అందాయి.

మిగితా వారికి కూడా త్వరలోనే రుణ మాఫీ వచ్చే అవకాశం ఉంది. ఫిర్యాదుల పరిష్కారాన్ని ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు

ప్రజాపాలన విజయోత్సవాలు

మెట్‌పల్లి టౌన్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ప్రజా పాలన విజయోత్సవ వేడుకలను మున్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా పట్టణంలోని చెన్న కేశవ స్వామి ఆలయ ఆవరణలో ఉన్న కోనేరులోని నీటిని పారిశుధ్య సిబ్బంది శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మీ, ఇన్‌చార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఇంజనీర్ విష్ణు, సిబ్బంది పాల్గొన్నారు.

వెల్గటూర్: ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా పెద్దపల్లిలో నిర్వహించిన యువ వికాసం కార్యక్రమంలో బుధవారం వెల్గటూర్‌లో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు యువతులు ఉద్యోగాలు సాధించి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. మండల కేంద్రానికి చెందిన బండారి సాహితి గ్రూప్ 4 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్‌లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి నియామక పత్రం అందుకోగా, మండల కేంద్రానికి చెందిన సిరిపురం సాత్విక సింగరేణి నిర్వహించిన సివిల్ ఇంజనీర్ ఉత్తీర్ణత సాధించి నియామక పత్రాలు అందుకున్నారు.

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

కోరుట్ల, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని భవిత కేంద్రలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈవో గంగుల నరేశం మాట్లాడుతూ సమగ్ర శిక్ష విద్యాశాఖ నుండి అందే సౌకర్యాలు, ఉపకారణలు గురించి తల్లిదండ్రులకు అవగహన కల్పించారు. ఆటలపోటీలు నిర్వహించి గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

కొడిమ్యాల, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి) : ఈ నెల 7, 8 తేదీలలో గ్రామ పంచాయతీ స్థాయిలో నిర్వహించే సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీవో స్వరూప కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కప్-2024 సంబంధించి మండలంలోని వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 10, 11, 12 తేదీలలో మండల స్థాయిలో, 16 నుంచి 21 వరకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిచబడుతాయన్నారు. ఆసక్తి గల వారు గ్రామ పంచాయతీలో జన్మ ధృవీకరణ పత్రం, ఆదార్‌కార్డుతో కూడిన ధరఖాస్తు నింపి సెక్రటరీకి అందించాలన్నారు. పూర్తి వివరాలకు గ్రామ పంచాయతీలలో కార్యదర్శులను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో మండల నోడల్ ఆఫీసర్ వెంకటస్వామి, ఎంఈవో అయిత శ్రీనివాస్, మండల ఎస్‌జీఎఫ్ గేమ్స్ సెక్రటరీ బూట్ల రాజమల్లయ్య, వివిధ పాఠశాలలో పీఈటీలు, పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

కథలాపూర్: సీఎం కప్ క్రీడల నిర్వాహణపై మండల ప్రత్యేకాధికారి, డీఆర్‌డీవో అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మదన్‌మోహన్ నేతృత్వంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామ, మండల స్థాయిలో క్రీడల నిర్వాహణ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. పోలింగ్ స్టేషన్లు సిద్ధం చేయడం, సానిటేషన్, ఇంటి పన్నుల వసూళ్లు, నర్సరీల నిర్వాహణ, 5 నెలల ఉపాధి హామి పనుల ప్రగతి వంటి అంశాలపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఎంపీడీవో శంకర్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

బీర్‌పూర్: మండల కేంద్రంలో బుధవారం ఎంపీడీవో లచ్చాలు ఆధ్వర్యంలో సీఎం కప్ మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం కప్ గ్రామ స్థాయి, మండల స్థాయి నిర్వహన గురించి అధికారులు చెర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 6,7, తేదీలలో గ్రామ స్థాయి సెలక్షన్స్ నిర్వహించాలని, 10,11,12 తేదీలలో మండల స్థాయి క్రీడలు నిర్వహించాలన్నారు. పాల్గొనే వారు ఈ నెల 6వ తేదీ సాయంత్రం లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని హెచ్‌డీఎఫ్ సెక్రటరి 9866991606, 8008596998 నెంబర్లను సంప్రదించాలని కోరారు. మండల స్పెషల్ ఆఫీసర్ దేవ ప్రసాద్, తహసీల్దార్ ముంతాజుద్దీన్, ఎస్సై కుమారస్వామి, ఎంఈవో నాగభూషణం, హెచ్‌ఎం సత్యరాజ్, ఎస్.జీ.ఎఫ్ కన్వీనర్ పీడీ లక్ష్మన్ పాల్గొన్నారు.

అర్ధరాత్రి ప్రధాన రహదారిపై తెగిపడిన విద్యుత్ తీగలు

బీర్‌పూర్,డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): మంగళవారం అర్ధరాత్రి ప్రధాన రహదారిపై విద్యుత్ వైర్లు తెగి పడ్డాయి. విషయాన్ని వెంటనే విద్యుత్ అధికారులు గమనించి విద్యుత్ సరఫరా నిలిపి వేయడంతో పెను ప్రమాదం తప్పింది. బీర్‌పూర్ మండలంలోని ధర్మపురి వెళ్లే ప్రధాన రహదారిపై మంగళవారం అర్ధరాత్రి విద్యుత్ వైర్లు తెగిపడడంతో అటుగుండా వచ్చి వెళ్లే వాహన దారులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో స్పందించిన లైన్‌మెన్ విద్యుత్ సరఫరా నిలిపివేసి సంఘటన స్థలానికి వెళ్లి రోడ్డుపై పడి ఉన్న తీగలను పక్కన వేసి వాహనదారులకు ఏలాంటి ప్రమాదాలు జరుగకుండా రోడ్డు క్లీయర్ చేశారు. దింతో పాదచారులు, వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

సంక్షిప్త సమాచారం

కోరుట్ల, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో బుధవారం ఆరట్టు సుబ్రహ్మణ్య షష్టి కరపత్రాన్ని ఆలయ అర్చకులు పాలెపు రాముశర్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు. మెట్‌పల్లి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న క్యాతం వెంకయ్య శాశ్వత అన్నదానం పథకంకు 15,116 రూపాయలు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ఆలయ ప్రధాన, సహాయ కార్యదర్శులు తోట రాజు, కాసు క్రాంతి, నాగరాజు, రవిగౌడ్, నరేందర్ పాల్గొన్నారు.

కోరుట్ల: పట్టణంలోని జువ్వాడి భవన్‌లో బుధవారం తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటి చైర్మన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్: మండలంలోని తిమ్మాయిపల్లి, అయిలాపూర్, చిన్న మెట్‌పల్లి గ్రామాలలో బుధవారం పోలింగ్ స్టేషన్‌లను ఎంపీడీవో ఓదెల రామకృష్ణ పరిశీలించారు.

రాయికల్: రాయికల్ అయ్యప్ప ఆలయంలో ఈ నెల 6న శుక్రవారం అయ్యప్ప ఆరట్టు ఉత్సవం నిర్వహిస్తున్నట్లు అర్చకులు మునుగోటి సత్యనారాయణ శర్మ తెలిపారు. అయ్యప్ప ఆలయం నుంచి పెద్ద చెరువు వరకు స్వామి వారి శోభాయాత్ర అనంతరం చక్రస్నానం, ప్రత్యేక పూజలు ఉంటాయని, స్వాములు, భక్తులు ఉదయం 8 గంటలకు ఆలయానికి చేరుకోవాలని సూచించారు.

జగిత్యాల అర్బన్: శారీరక వైకల్యాలు ఉన్నప్పటికీ దివ్యాంగులు మానసికంగా ఎంతో యోగ్యులని పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయుడు కాపు శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాలను పురస్కరించుకుని రాయికల్ మండల పరిషత్ ఆవరణలో బుధవారం మండల సీడబ్ల్యూఎస్ఎన్ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్ పెద్దోళ్ల సృజన, ప్రధానోపాధ్యాయుడు రమేష్, నర్సయ్య, ఉపాధ్యాయులు మహేశ్వర శర్మ, రాజరెడ్డి పాల్గొన్నారు.

కొడిమ్యాల :మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో బుధవారం రాత్రి 11 గంటల తర్వాత గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు కొడిమ్యాల హెడ్ కానిస్టేబుల్ డి. సౌందర్య తెలిపారు. మృతుడు ఎవరనేది తెలియాలిసి ఉంది. ఎలాంటి ఆదారాలు లభించలేదని హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.